ఆటవెలది పద్యాలు



# మునుచూపు ముత్యాలు

అఖిల గంగనోల్ల & సుప్రజ నర్ర

# MUNUCHUPU MUTHYAALU

AKHILA GANGANOLLA
SUPRAJA NARRA
MSCs III Year
School of Emerging Writers
TSWRDC, Nizamabad.

| | |
|---|---|
| Book Title | : Munuchupu Muthyaalu |
| Auhtors | : Akhila Ganganolla, Supraja Narra |
| Chief Editor | : Dr. Sandhya Deepthi. K |
| Editors | : Peddapudi Ravi, Padma Rani. K |
| First Published | : 2021 |
| Printed by | : RK Digitals, Nizamabad |

The 100 A.M. Project
School of Emerging Writers (SEW)
TSWRDC, Nizamabad
schoolofemergingwriters@gmail.com/ 98495 47239



Akhila Ganganolla



Supraja Narra

Munuchupu Muthyaalu is a treat for those of us who are fond of perfectly crafted verse in the classic Aataveladi style. The beauty of this work lies in the skilful composition of 108 poems that Akhila and Supraja offered in a resolutely metrical style. The work earns its eminence as it sensitises the readers towards multifarious aspects of human life. Akhila Ganganolla hails from Ootpally, Bodhan mandal, Nizamabad district. She is pursuing MSCs final year at TSWRDC, Nizamabad. Supraja Narra comes from Amdapur, Bodhan mandal, Nizamabad district; pursuing MSCs final year at TSWRDC, Nizamabad.

- *About the Author*

CHIEF EDITOR:

Dr. Sandhya Deepthi. K

EDITORS:

Ravi Peddapudi

Padma Rani. K

# Editor's Acknowledgement

Offering my sincere thanks to Mr. Gandla Ranjith Kumar, Omkar Concept Creators, Nizamabad for patiently engaging in type setting and designing process and Mr. Ch. Ravi Prasad, RK Digitals, Nizamabad for offering timely help in bringing out the printed version of the book. My deep gratitude to Dr. K. Tabassum, Principal, TSWRDC, Nizamabad for her unflinching encouragement towards all the literary activities we undertake to help students discover their creative potential. I thank Dr. Pavani Ayinampudi, OSD, for extending her support towards the smooth execution of the reading and writing programmes. My sincere thanks to Dr. Praveen Mamidala, Joint Secretary, TSWREIS, for his steadfast encouragement towards literary projects. I am much pleased to thank Sri D. Ronald Rose, Secretary, TSWREIS, as we look forward to create an extensive literary exchange among students. I specially thank Dr. RS Praveen Kumar Sir for initiating and approving the 100 A.M. project and establishing School of Emerging Writers at TSWRDC, Nizamabad; for being a driving force in shaping and building a generation of thinkers.

Dr. Sandhya Deepthi .K
Coordinator,
School of Emerging Writers
TSWRDC, Nizamabad

# ముందు మాట

పెద్దపూడి రవి
స్కూల్ అసిస్టెంట్ తెలుగు
టిపిఆర్‌టియు స్టేట్ వైస్ ప్రసిడెంట్

పాట వింటే చాలు ఆ బాలగోపాలం పరవశించే లోకం, పద్యం అంటే చాలు పారిపోయే తత్వం మనకందరికీ విధితమే. తత్‌భిన్నంగా మొదటి ప్రయత్నంగా ఎంతో సాహసంతో పద్య ప్రక్రియను వరించి వీరి ఆలోచన క్షేత్రంలో మొలకెత్తిన పద్యాలను ఎంతో హృద్యంగా తీర్చిదిద్దే సాహితీ ప్రియులను తరింపజేయటానికి సమాజంలో పేరుకుపోతున్న కుళ్ళును అంతరింప చేయటానికి వీరిరువురు చేస్తున్న పవిత్ర ప్రయత్నానికి ముందుగా నా అభినందనలు.

వీరిరువురు పాఠశాల స్థాయి నుంచే తెలుగు సాహిత్యం పట్ల మక్కువ చూపే తీరే వీరిని ఈ స్థాయికి చేర్చింది అనటంలో ఆవగింజంతైనా అతిశయోక్తి లేదు.

కళ, కళకోసమే, కాదనలేము. కానీ ఏ కళలైనా సమాజంలో ప్రబలుతున్న అవినీతి చీకట్లను తొలగించేదిగా ఉంటే అంతకన్నా ఇంకేమి కావాలి? ఈ క్రమంలో వీరిరువురులోచనాలు అటువంటి ఆలోచనలు కల్గివుండుట ఎంతో సంతోషాన్నిస్తుంది. ప్రజలని నిత్య చైతన్యవంతులుగా తీర్చిదిద్దే తలంపుతో వేమన, బద్దెన వేసిన తొవ్వలో వీరి రచన అడుగులు సాగటం ముదావహం.

చిరంజీవి అఖిల తనదైన శైలిలో తల్లిదండ్రులను మరిచే వారిది జన్మనే కాదు. అని నేటి యువతకు హెచ్చరించిన తీరు "జనని మరచు వాని జన్మము దండుగ" పాదాలతో అధ్భుతంగా ఉంది. అదే విధంగా "రాతి చెక్కినపుడే రమణీయ ప్రతిమ" పద్యంలో కష్టపడనిదే నీ చెంతకు ఏదీ రాదు అనే భావాన్ని హృదయానికి హత్తుకునేలా చక్కని దుష్టాంతాలతో రాతిని చెక్కినపుడే చక్కని రూపం వస్తుంది. కష్టాన్ని ఇష్టంగా నమ్ముకుంటే విజయం తథ్యం అని చాలా చక్కగా చెప్పిన తీరు విస్మయాన్ని కలిగించింది.

ఇకపోతే చిరంజీవి సుప్రజ "పట్టుకొమ్మలన్ని పట్టణపాలయ్యె" అను పద్యంలో మల్లెలాంటి వోలె సొగసుతోటి పల్లెలన్నీ పట్టణాలను మోన్‌రిల్లుట వలన జనపదం జానపదం తల్లి లేని పల్లెల వోలె మన సంస్కృతి కళావిహీనంగా మారిపోతున్నాయని చెప్పిన వైనం తలచుకుంటే ఆర్ధ్రత వర్షించని నైనాలుండవని చెప్పటంలో అతిశయోక్తి లేదు.

"ఆత్మ బలముతోనే అడుగు వేయు" పద్యంలో సమాజంలో నూటికి తొంబై శాతం మంది ఇతరుల మీద ఆధారపడుతూ సాధించాలనే తపన తహతహ కనిపిస్తుంది ఈ నైజం తగదని స్వశక్తితో అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వేయాలని, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని, నేటి యువతకు ఒక చక్కని సందేశం హృదయానికి హత్తుకునేలా చెప్పిన తీరుకు జోహార్లు చెప్పకుండా ఉండలేము.

ఏమైనప్పటికీ సాహిత్య రథానికి వీరిరువురు రెండు చక్రాలుగా మారి ముందుకు సాగే తీరు చూస్తుంటే మును ముందు మరెన్నో అద్భుతాలు సాహితి క్షేత్రంలో సృష్టిస్తారు అని తెలుపుటకు నేను వెనుకాడను అని అక్షర అక్షింతలతో మనసారా దీవిస్తూ...

మీ
గురువర్యులు
పెద్దపూడి రవి
యస్.ఎ తెలుగు
జెడ్.పి.హెచ్.యస్
అమ్దాపూర్
9395389544

# తొలిపలుకు

పద్యం సాహితీ మిత్రులను పరవశింపజేస్తుంది. పద్యం రాయడానికి 'మస్తక మదనం' జరగాలి. ఆ మదనంలోని అమృతాన్ని పాఠశాల స్థాయిలో గురువుల వద్ద అద్భుతంగా పద్య పఠనం నేర్చుకున్నారు. అది వారు కూడా పద్యం రాయాలనే ఆలోచనకు బీజం వేసినట్లైంది. అది TSWRDC(W) నిజామాబాద్ కళాశాల స్థాయికి రాగానే అక్షర రూపం దాల్చింది.

వీరు ఆటవెలది పద్యాలతో శతకాన్ని రాయడం ప్రారంభించారు. శతకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆత్మప్రబోధం. సమాజహితం నేటి యువతకు స్ఫూర్తినిఇచ్చే విధంగా వీరి పద్యాలు ఉన్నాయి. సమాజంలో జరుతున్న ప్రతి సంఘటనను వీరు వస్తువుగా గ్రహించి పద్యాన్ని రచించారు, ఇది ఒక సాహసమే. పద్యంలో యతి, ప్రాస లఘు గురువులు అన్నీ చూసుకొని వీరు అనుకున్న భావాన్ని అందులో బంధించడం వీరి వయసుకు ఒక పరీక్షనే. అయినా మొదటి ప్రయత్నంలోనే వీరు ఆ పరీక్షను చక్కగా ఎదుర్కొన్నారు. అఖిల రాసిన "నీవు కష్టపడక నీలకంఠుడిపైన నింద వేయుటేల?" అనే పద్యంలో నేటి యువత ఏ మాత్రం కష్టపడకుండా అన్ని వారి సొంతం కావాలని కలలు కంటారు. అవి జరగకపోయేసరికి భగవంతుడిపైన నిందలు వేస్తారు. మానవ ప్రయత్నం తప్పకుండా ఉండాలని యువతకు సందేశాన్నిచ్చే విధంగా ఈ పద్యంలో 'అఖిల' యువతను మేల్కొల్పుతూ అద్భుతంగా రాసింది. "పురిటిలోనే పడతిని పూలలా నలుంపుచు" అనే పద్యంలో ఆడపిల్ల అని తెలియగానే పురిటిలోనే ఆ బిడ్డను చంపుతున్నారు. ఆడపిల్ల కనిపిస్తే మధాందులు వారిని హింసకు గురిచేసి వారి జీవితాలను తుంచివేస్తున్నారు అని ఆడపిల్లపై జరుగుతున్న అరాచకాలను చెప్పడం మనసు కదిలించేలా ఉంది.

ఇక సుప్రజ "మూడు షిఫ్టులంటూ మునిగి తేలే జనులు; రవిని మరచి జనులు బాట వేసే" పద్యంలో ఈనాడు ఉన్న కార్పోరేట్ ఉద్యోగ విధానాన్ని గురించి తెలియజేస్తుంది. మనిషికి మానవత్వం, బంధువులు బంధుత్వాల కన్నా డబ్బే ప్రధానమై సాటివారిని చూసే తీరిక లేకుండా యంత్రాల్లా మారుతున్నారు. అని చక్కగా తెలిపింది. పండుగలు పూర్వం ఎలా జరుపుకోవాలో తెలియజేస్తూ ప్రపంచీకరణ ప్రభావంతో పండుగలలో శోభకన్నా సోకులెక్కైన విధానాన్ని చక్కగా తెలిపింది.

వీరి పద్యాలు చదువుతుంటే వీరిద్దరూ రాబోయే కాలంలో మంచి "సాహితీ కిరణాలుగా" మారుతారని తెలుస్తుంది. ఇద్దరిలో సమకాలీన సమాజాన్ని ఆవిష్కరించే అభివ్యక్తి పుష్కలంగా ఉంది అనిపిస్తుంది. వీరు సాహితీ శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను. వీరి ఈ ప్రయత్నం నిర్విరామంగా కొనసాగాలని ఆశీర్వదిస్తున్నాను.


మీ

అధ్యాపకురాలు

కె. పద్మాసుభాష్ రెడ్డి


TSWRDC(G) మెదక్

01




రాతి చెక్కినపుడె రమణీయ ప్రతిమ
ఇనుము కాల్చినపుడె ఇష్టరూపు
కష్టపడిన వచ్చు కమ్మనైన ఫలము
గంగనోళ్ల మాట గగన బాట.


నీవు కష్టపడక నీలకంఠుడిపైన
నింద వేయుటేల?నిత్యనూతన
నంగ తారసపడు అందుకొందువు జయం
గంగనోల్ల మాట గగన బాట.



దాహమేసినపుడు దప్పిక తీర్చని
ఉదకమున్న యేమి ఉట్టి ఫలము
పంచలేని విద్య కడలి నీరట్టిది
గంగనోల్ల మాట గగన బాట.


నింగికెగిసి యున్న నిత్యశ్రమవసరం
మిద్దె ఎక్కగానె మించబోకు
ఆది మెట్టు మరచి అడుగేయబోకుము
గంగనోల్ల మాట గగన బాట.





భూమి మీద నీవు భూపతివలెయుండు
కాటికేల పరుగు కన్నవారినిడిసి
ముచ్చటైన రూపు ముక్కంటి యిచ్చెరా
గంగనోల్ల మాట గగన బాట.


శ్రమ చేయకున్న శవములా మిగిలేవు
కడుపు నిండబోదు కష్టపడక
కష్టపడినవాడు కలువ పువ్వుగదా!
గంగనోల్ల మాట గగన బాట.



తల్లి లేక మనకు తనువునే లేదురా
జనులు మర్చిపోయె జనని జాడ
జనని మరచు వాని జన్మము దండగా
గంగనోల్ల మాట గగన బాట.


## 08


కష్టకాల మందు కాపాడుము యెపుడు
మంచి మనసుతోటి బాటచూపు
చేయి యిచ్చి నీవు చేయూతనందివ్వు
గంగనోల్ల మాట గగన బాట.



పడతి విలువ మరచి పాట్లు పడుటేల?
నరులు మరచె మంచి నడత నేడు
మరువబోకు యెపుడు మగువ విలువ నీవు
గంగనోల్ల మాట గగన బాట.


అడవిజూడ మనకు అమ్మవలెనుండును
మాను లేని యెడల జనులు లేరు
అడవి చెరపి నీవు ఆగమవ్వ తగదు
గంగనోల్ల మాట గగన బాట.






పొరుగు ఇంటి నుండి పొంచి కూళ కరోనా
కన్నులకు నిదురను కరువు జేసె
కట్టివేయకున్న కటకటాలచ్చును
గంగనోల్ల మాట గగన బాట.


చదువు ఇచ్చు నీకు చవి చూడని సొగసు
క్షితిలోన యున్న ఇరులు చీల్చి
అవనిలోన మనకు అక్షరం అద్భుతం
గంగనోల్ల మాట గగన బాట.






తమము చీల్చి జూసె తరువు నీరుకై
జలము లేక నేడు జనుల పాట్లు
జలము కాచ నెడల జనజీవనం లేదు
గంగనోల్ల మాట గగన బాట.


పల్లె జనుల నోట వచ్చె కమ్మని భాష
ముత్యాలవలె నున్న ముద్ద భాష
సురులు పలికె తెలుగు సుమధుర భాషరా
గంగనోల్ల మాట గగన బాట.



జన్మనిచ్చి మనకు జాడను జూపిరి
ఇరులు జీల్చి జూడ ఇంద్రునిన్గ
మరువరాదు యెపుడు మాతపితలను రా
గంగనోల్ల మాట గగన బాట.


గురువు నేర్పు మనకు గుణగణాలను సదా
పుడమిలోన మనను పుత్తడిజేయు
గురువు లేని విద్య గుమ్మంలేనిల్లు
గంగనోల్ల మాట గగన బాట.






పల్లెలోన మనము జన్మను పొందినన్
వలస బోయి నారు పల్లె జనులు
పల్లె తల్లి చేస్న మంచి మరువబోకు
గంగనోల్ల మాట గగన బాట.

విద్య లేక యున్న విలువేది ఇలలోన
విరుల వంటి విద్య విడువబోకు
విద్య ఇచ్చు మనకు విలువైన సొగసును
గంగనోల్ల మాట గగన బాట.




మంచి తనము యనెది వదనమందుండునా?
మోము జూసి నీవు మోసబోకు
మనసు నందు ఉండు మంచితనము సదా!
గంగనోల్ల మాట గగన బాట.


గాలివాన లోన గాబరా వడినన్న
కడుపు నింపు మనది కష్టజీవి
పుడమి మీద యున్న పుణ్యశీలుడు రైతు
గంగనోల్ల మాట గగన బాట.



పుట్టినూరు విడిచి పురమెల్లెనె జనులు
జల్లు జాడ లేక ధనము కొరకు
పల్లె లోని హాయి పట్నములో లేదు
గంగనోల్ల మాట గగన బాట.


బాధలోన మనకు కన్న తల్లి వలెయు
సంకటమున మనకు సాయమిచ్చు
యెదకు హాయి నిచ్చు యెపుడు పుస్తకములు
గంగనోల్ల మాట గగన బాట.






పురిటిలో పడతిని పూలలా నలుపుచు
నల్ల పులల వోలె నవ్వినవ్వి
కాటి నంపి నారు కలిన కామాంధులు
గంగనోల్ల మాట గగన బాట.


అమ్మవంటి తోడు అంబరమంతండ
చేయి చాచకున్న చేయుతిచ్చి
వెంటయుండి యెపుడు వెలుగు నింపు మిత్రులు
గంగనోల్ల మాట గగన బాట.






ధరణియంత నేడు ధనము మయమాయె
జాలి దయలు మరిచె జనులు నేడు
కరుణ వీడి నరులు కఠినాత్ములాయె గదా
గంగనోల్ల మాట గగన బాట.


పుస్తకాలతోటి పురులిప్ప జ్ఞానము
పసిడి వంటి మేధ పంచు మనకు
పుడమి నేల వచ్చు పుస్తకాలతో నమ్ము
గంగనోల్ల మాట గగన బాట.






విజయమచ్చినపుడు విపుల ఆనందము
కష్టమచ్చినపుడు కలతయేల?
ఎత్తు పల్లములను ఏకముగా జూడు
గంగనోల్ల మాట గగన బాట.


ధనము చెంతయున్నదని ధౌర్జన్యముల్ యేల
మంచు వంటి ధనము మాయజేయు
ఉన్న ధనముతోటి ఊపిరుల్ నిల్పురా
గంగనోల్ల మాట గగన బాట.



అంగననిన మీకు ఆటబొమ్మాయెనా
పడతి లేక నేడు పగతి లేదు
ఆడబిడ్డ మనకు లక్ష్మిస్వరూపిని
గంగనోల్ల మాట గగన బాట.


మాతృభాష వీడి పరుల భాషకొరకు
పరితపించినారు పరివిధముల
మధురమైన భాష మన తెన్గు భాషరా
గంగనోల్ల మాట గగన బాట.






అడ్డుకాదు మనకు అంగవైకల్యము
కష్టములను నీవు కట్టి జూడు
జయము పొందు నీవు జగతిలో యెపుడురా!
గంగనోల్ల మాట గగన బాట.


కష్టసుఖములుండు కలల జీవితంలో
చిన్నదైన జూడు చీమ బతుకు
ఎదురు నిలిచి చూడు వెలుగు కనబడురా !
గంగనోల్ల మాట గగన బాట.






బువ్వలేక జనులు భువిపైన యెందరో
కడుపు మాడి మాడి కాటికెళ్ళె
అన్నమెపుడు నీవు అవని పాల్జేయకు
గంగనోల్ల మాట గగన బాట.


ఆటలు నేర్పు మనకు జనని వలెయునుగ
అంతులేని అద్భుతమును నేర్పు
మాత పితల వలెయు మంచి తెలుపు బడి
గంగనోల్ల మాట గగన బాట.






మాటలేకయున్న మేము సాయుతనిస్తే
కష్టపెట్టె మమ్ము కఠిన జనులు
హింస బెట్ట బోకు ఇలలోన జీవాన్ని
గంగనోల్ల మాట గగన బాట.


ఆటలాడి జూడు ఆరోగ్యముగనుండు
ఆటలోనయుండు అంతులేని
సంతసము మరవకు ఆటలాడుట యెపుడు
గంగనోల్ల మాట గగన బాట.






చెలిమి ఇచ్చు మనకు చేయూతను మరచి
మెసులబోకు నీవు మోసగించి
నిత్య పాపములలో నిండెల్లా మునగకు
గంగనోల్ల మాట గగన బాట.


పసిడి రంగు యున్న వన్ని పసిడి కావు
మంచి పలుకులాడి మాయజేయు
నమ్మబోకు నీవు జనులను సులువుగా
గంగనోల్ల మాట గగన బాట.






పల్లెలోన యున్న పచ్చని తరువులు
కల్మషం ఎరుగని కలిమి వాక్కు
జనని వంటి పేర్మి జనపదమందించు
గంగనోల్ల మాట గగన బాట.

కష్టపడి చదవకు కాలమిడిచిపోవు
ఇష్టపడి చదివిన విజయమందు
మనసు పెట్టి చదువు మరువబోవు యెపుడు
గంగనోల్ల మాట గగన బాట.




స్వచ్ఛమైన నీరు పలు వర్ణములలోన
నరులు మార్చె జలము స్వార్ధమునకు
పాడు చేయబోకు ప్రకృతిలో నీరు
గంగనోల్ల మాట గగన బాట.


పట్టు వదలకుండ పయనించు గమ్యమ్ము
చేరుకొనెవు యేమి జేయకుండ
రాతివోలె యున్న రాదు జయము నెప్డు
గంగనోల్ల మాట గగన బాట.



తప్పటడుగులేస్తు తనయుడు దరిచేరి
యెదకు హత్తుకొనిన యాది మరచి
మునుపు కష్టమంత మురిసెను జనకుడు
గంగనోల్ల మాట గగన బాట.


సాగరమును దాటు సాకారమిచ్చిన
ధైర్యమున్న మనకు దట్టమైన
కానలోన జనులు కాపురముండొచ్చు
గంగనోల్ల మాట గగన బాట.






పేదరికము జూచి పెదవి విరవరాదు
కష్టపడినవారు కాగలరు ధ
నికులు మరువబోకు నీ శ్రమ సూత్రమ్ము
గంగనోల్ల మాట గగన బాట.


నీతి మరచి బోకు నీవు ముందుకెపుడు
కాలిపోవు నీవు కన్న కలలు
ధర్మమెపుడు గెలుచు ధరణిలో మరవకు
గంగనోల్ల మాట గగన బాట.






గురువు యనిన మనకు గుడిలోని దేవుడు
విద్య పంచి మనది విలువ పెంచు
గురువు లేని నాడు గుర్తింపు లేదురా!
గంగనోల్ల మాట గగన బాట.


కూన మీద వారు కుంటాల బరువెట్టి
పుస్తకాల పేర పూల నులిపె
బాల్య విద్య యింత భారమయ్యెన్ నేడు
గంగనోల్ల మాట గగన బాట.






తరువు నరికి మనము తపనలు పడనేల
కతువు జేసుటేల జల్లుకొరకు
అడవి తల్లి మనకు అన్నపూర్ణగదరా
గంగనోల్ల మాట గగన బాట.


నల్లబల్ల యిచ్చు నవ్యమైన వెలుగు
తమము తుడిచి మనను తారజేయు
పుడమిలోన యున్న పుత్తడెలికి దెచ్చు
గంగనోల్ల మాట గగన బాట.



పరుపు మీద జనులు పవళించినారని
కటిక నేల మీద కునుకు తీస్న
నాడు మరచి మెసుల వట్టినారు జనులు
గంగనోల్ల మాట గగన బాట.


నీతి తోటి మెలగు నిజజీవితములోన
మరువబోకు నీవు మాట యిచ్చి
సత్యబాటలోన సాధించు జయమును
గంగనోల్ల మాట గగన బాట.






కానలోన యుండు కపటము లేకుండ
పారదోలె గుబులు జనులలోన
వేయి జన్మలయిన వెల్గుతుండు జవాను
గంగనోల్ల మాట గగన బాట.

తెన్గు భాష జూడు తేనె పట్టు వలెండు
పరులు మెచ్చె భాష పచ్చనైన
పందిరంటి భాష మరువబోకెపుడురా
గంగనోల్ల మాట గగన బాట.




అమ్మ చనువు కాస్త అంబరాన్నంటంగ
నడవడికను నేర్పు నాన్న ప్రేమ
చెమటలూడ్చెను మన చరితను మార్చగా
నర్రవారి మాట నరుల బాట.

పురిటి నొప్పి ఓర్చి పుట్టుకనిచ్చెగా
మంచి బాట చూప పాట్లుపడెను
పుడమి తల్లి ఓర్పు పడతిలకుందిరా
నర్రవారి మాట నరుల బాట.



పట్టు కొమ్మలన్ని పట్టణపాలయ్యె
జానపదము లేదు జాడ జూడ
రచ్చబండ లేక రాక్షసులు మిగిలె
నర్రవారి మాట నరుల బాట.


అలల లాంటి ఎన్ని ఆపదలు వచ్చిన
జంకబోకు నీవు జగతిలోన
సర్వశక్తి మూలం సబలలేకదరా!
నర్రవారి మాట నరుల బాట.




సుప్రజ నర్ర

మధుర భాష మనది మాతృభాషేనురా
తల్లి భాష తనువు చీల్చబోకు
భాష అందజేయు భావితరాలకు
నర్రవారి మాట నరుల బాట.


తరువు నీకు ఎపుడు తల్లియై ఉండురా
అడవి తల్లి నీకు ఆయువు పెంచు
అటవి కాల్చి నీవు ఆగమవ్వదురా
నర్రవారి మాట నరుల బాట.






అబల అంటు నీవు అంగజననుడేల
అబల కాదు సబల జగతిలోన
సాటిలేరు ఎవరు సబల తలచుకున్న
నర్రవారి మాట నరుల బాట.


చేను దున్ని నీవు చెమటోడ్చి కష్టించి
కడుపు నింపినట్టి ఘనత నీది
రాజ్యమేలుతున్న రాజు హాలికుడురా
నర్రవారి మాట నరుల బాట.



బాల వాణి మీద బరుబాధ్యతలేమిరా
పతిని కట్టి మీరు పంపుడేల
చెరచవలదు నీవు చిట్టితల్లి ఎదను
నర్రవారి మాట నరుల బాట.

మంచువలె కరిగెను మానవత్వమురా
విర్రవీగుతారు విలువ మరచి
తమము తల్లడిల్లె తధ్యపుడమికైన
నర్రవారి మాట నరుల బాట.







నింగి కెదగ నీవు నిచ్చెన్ను వేయురా
ముళ్ళ బాట చూసి మూర్ఛబోకు
ముళ్ళు కాస్త పోయి మిన్నుకందుతవురా
నర్రవారి మాట నరుల బాట.

వెలుగునిచ్చే దివ్వే వెలుపలికి వెళ్లిన
కడుపు తీపి తెంచె కుట్రలన్నీ
కలల దివియులోన కామాంధులామెరా
నర్రవారి మాట నరుల బాట.

కొలువు చేయ నీవు కౌశలం చూయించు
బతుకు తొవ్వ జూడ బండిగట్టు
కొలువుతోనే ఇల్లు కోవెలవుతుందిరా
నర్రవారి మాట నరుల బాట.


ఓటమిలను జయించు ఓర్పుతో అమ్మరా
అంబరాన్ని తాకే ఆదిగురువుల
అమ్మతనంలోన అమృత మున్నది
నర్రవారి మాట నరుల బాట.






చెట్లు నాటు నీవు చేయూత కొరకురా
చెట్టు నీడ నీకు చేద దీర్చు
సేవ చేయు పనులు చెట్టుతో నేర్పురా
నర్రవారి మాట నరుల బాట.


స్వచ్ఛమైన మనసు సబలలకుందిరా
సబల మనకు ఎపుడు సారమిచ్చు
తమము చీల్చి ఇచ్చు తేజమైన వెలుగు
నర్రవారి మాట నరుల బాట.






విద్య నేర్పిన వారు వేల్పుబాట చూప
కరిగి మీరు మాకు కాంతినిచ్చు
నిచ్చెనేసి చూపు నింగి మార్గమునకై
నర్రవారి మాట నరుల బాట.

వారివంటి తల్లి వాణి నీడలోన
విద్య ఎపుడు నిచ్చు వెలుగుబాట
విద్యతోనే నీవు వీరుడవుతవులే
నర్రవారి మాట నరుల బాట.



కార్చబోకు నీరు కష్టాలు చూసిరా
పరుగు తీయు నీవు పాట్లు తెంచి
మెట్లు వేయ సాగు మెరుగు పయనమునకై
నర్రవారి మాట నరుల బాట.

ధాత్రి తల్లడిల్లె దాహనార్తికొరకు
చెట్టు చేమ అంత చెలకదుక్కె
నింగి చూసె జనులు నీ జాడకొరకురా
నర్రవారి మాట నరుల బాట.




సుప్రజ నర్ర

మగతమాయె నేడు మానవత్వమురా
మనిషి మనిషి మధ్యన మైత్రిలేదురా
మమత లేని జీవి మట్టిపాలైనట్లు
నర్రవారి మాట నరుల బాట.


పాచిపోతున్నాయి పాలనలు అన్నీరా
పేదబతుకు చూసె పాహి అంటూ
స్వార్ధమున్న బతుకు సాయుతనివ్వదురా
నర్రవారి మాట నరుల బాట.

రత్నకరములన్నీ రూపాంతరం చెందె
మానవత్వం లేని మనిషి వల్ల
సకల ప్రాణి బతుకు సంక్లిష్టకరమాయె
నర్రవారి మాట నరుల బాట.

అమ్మ నాన్న లేక అగచాట్లుపడెనురా
ఆరుబయట తిరిగెను ఆకలికొరకు
ఆదుకొనుచుము నీవు ఆకలి తీర్చరా
నర్రవారి మాట నరుల బాట.




సుప్రజ నర్ర



కరుణయున్న మనకు కడచేర్చు పనులను
కక్ష జేయ నీవు జాడ బోకు
కరుణ ఎపుడు నిచ్చు కలిగలిపుతనము
నర్రవారి మాట నరుల బాట.

మూడు షిఫ్టులంటు మునిగి తేలే జనులు
రవిని మరచి జనులు బాటవేసే
రాజీపడెను వారు రాత్రింబగళ్ళురా
నర్రవారి మాట నరుల బాట.




సులభతరము అయెను సాంకేతిక బతుకు
సవ్య దిశల కొరకు సాగుచుండె
సైన్సు అండయున్న సాధించగలమురా
నర్రవారి మాట నరుల బాట.

బీదమనసులన్నీ చిక్కిచొచ్చుకొనెను
బతుకు బాట చూపి బాధలు తగ్గించు
అణగదొక్కుతారు అంతస్తులుండగ
నర్రవారి మాట నరుల బాట.


ఉద్వియంత నేడు ఉంచమవుతుంది
నీతి లేని జనులు నిర్లక్ష్యమువలనను
నిజాయితిని మరచి నిచ్చెనలు వేసెను
నర్రవారి మాట నరుల బాట.

కాటి చేర్చుచుండెను కలిన కరోనరా
లోకమంత తిరిగి లోల్లిజేసి
కట్టివేయకున్న కతమేను జగమంతా
నర్రవారి మాట నరుల బాట.



కట్టుదిట్టు చేసే కళ్యాణమును చేసి
చెమ్మగిల్లె వారి చరితలన్ని
బందు చేయు నీవు బాల్యవివాహాలు
నర్రవారి మాట నరుల బాట.

రాత్రులన్నీ నాడు రాగరంజితమాయె
లబ్ధికొరకు చేసె లక్ష్మి పూజ
దివ్య సుందరంగ దీపాలు మెరిసెను
నర్రవారి మాట నరుల బాట.




బానిసత్వ తనము బారి సంకెళ్ళతో
బందీ చేసె జనుల బడుగు జీవితములు
అవిటియున్న మేలు అవినీతి ముందురా
నర్రవారి మాట నరుల బాట.


తోడు నీడవోలె తోబుట్టువులుండు
ఒడిదొడుకులందు ఓర్పు నిచ్చు
అంతులేని బాళి అంబరాన్నంటురా
నర్రవారి మాట నరుల బాట.

కనుల విందు మయము కాముడిన్ కాల్చగా
గోగి పువ్వు నీరు గోళెం నింపె
సంబరాల హోలి సందడి తెచ్చురా
నర్రవారి మాట నరుల బాట.

హరికథలు జెప్పె హరిదాసులచ్చెను
రత్నవోలె మెరిసె రంగవల్లి
సంతసములు నింపె సంక్రాంతి పండుగ
నర్రవారి మాట నరుల బాట.



సుప్రజ నర్ర




నేస్తకాడు నెపుడు నెయ్యముతోనుండు
చక్క చెలిమి చూపు చకితలెన్నో
యెదను తట్టి లేపు ఎగుడుదిగుడులందు
నర్రవారి మాట నరుల బాట.

ఆడపడుచులొచ్చె అవ్వగారింటికి
పెక్కు రకము వంటి పూలు తెంచె
బాగు చేయమనిన బతకమ్మ పేర్చేను
నర్రవారి మాట నరుల బాట.

బందికాన లాంటీ బాడారు జీవితం
పాట్లు తెంచె దేశపగతి కొరకు
పరుగులిడిచె వారు పాషాణం మరచిరా
నర్రవారి మాట నరుల బాట.

కోవిడచ్చి జేరె కోవెలంటి ఇలలో
ఈర్శ్య బుద్ధితోటి ఇరులు నింపె
ఈశ్వరుడిని జేర్చే ఇలలోన జనులునురా
నర్రవారి మాట నరుల బాట.




పొంచి చూచువారు పోరంబోకులు యున్న
పోరపుయున్న జేయు పోరు వారు
పోల్చిపట్టు తనము పోలీసన్నల్లేరా
నర్రవారి మాట నరుల బాట.

గురుకులములు నేడు గుప్పెనైలేచెరా
లక్ష్య సిద్ధి కొరకు లంకె కలిగి
రెప్పపాటు తనం రేపల్లె వారిది
నర్రవారి మాట నరుల బాట.

అవిటి తనము ఎపుడు అడ్డంకి కాదురా
ఆత్మబలముతోనే అడుగు వేయు
దిగులు చెందవద్దు దిక్కు ఎవరు అంటూ
నర్రవారి మాట నరుల బాట.

పుస్తకములు ఇచ్చు పునాదంటి బలము
చదువుతున్న చక్కపడును బతుకు
చరితలన్నియుండు చదును చేయమనును
నర్రవారి మాట నరుల బాట.




నరులు మానె నేడు నడక మార్గమున
వాహనములు నడుపు వాంఛకలిగె
వేగమదికమైన వేదనలు మిగిలేను
నర్రవారి మాట నరుల బాట.

గునపములను గుచ్చి గుండెల్ను చీల్చుతూ
బొట్టు నీరు కొరకు బోర్లు వేసె
ముందు చూపు లేక మునిగేను బ్రతుకుల్
నర్రవారి మాట నరుల బాట.


పూరిగుడిసెలుండె పూటగడుపుటకు
కన్నవాళ్ళ వదిలి కష్టాలు పడెనురా
శతవిధములు చేయు శ్రామికుడెపుడురా
నర్రవారి మాట నరుల బాట.


నిశిని చూసి తలచె నిర్ధిష్టంగా నిన్ను
రాక కోసం నీది రవళి చేసె
దిక్కు నీవు అంటు దిశలు చూసె శివుడా
నర్రవారి మాట నరుల బాట.



నరకమెంతయున్న నవ్వుతో మెలుగును
నింగి నేల జూప నిశితమవును
నవయుగమును జేయు నవ్యతతో అమ్మ
నర్రవారి మాట నరుల బాట.


అంతరంగికముగ అంక్షలను పడెనురా
ఆకాను కౌరకు ఎదిరె అంశికమును
పక్షపాతములను చూపె ప్రైవేటు కౌలువు
నర్రవారి మాట నరుల బాట.





నిలువు నీడ ఇచ్చు నిశాకరుండవి
నింగి నేలయంత నింపు వెలుగు
నిర్మలమైన మది నీదేగ రేపల్లె
నర్రవారి మాట నరుల బాట.

పుడమిలోని జనులు పుట్టెడు బాధలకు
చేరదీసి నీవు చెంతజేర్చు
అఖిలమంత నీవె అండ పరమేశ్వరా
నర్రవారి మాట నరుల బాట.



అడవియంత నేడు అంతరించున్ జూడు
బతుకులన్ని నేడు బండలాయె
అతిశయంగ పెరిగె అంతస్తులన్నియు
నర్రవారి మాట నరుల బాట.

కమ్మదనము తెలుగు కలుపుకోలు తెలుగు
వీణ సొంపు వంటి విస్పుటము తెలుగు
భాషలెన్ని యున్న బంగారము తెలుగురా
నర్రవారి మాట నరుల బాట.

జన్మనిచ్చి మనకు జాడను జూపిరి
ఇరులు జీల్చి జూడ ఇంద్రునిన్గ
మరువరాదు యెపుడు మాతపితలను రా
గంగనోల్ల మాట గగన బాట.

పట్టు కొమ్మలన్ని పట్టణపాలయ్యే
జానపదము లేదు జాడ జూడ
రచ్చబండ లేక రాక్షసులు మిగిలె
నర్రవారి మాట నరుల బాట.

School of Emerging Writers (SEW)
TSWRDC, Nizamabad
schoolofemergingwriters@gmail.com/ 9849547239
Instagram: sew_tswrdc